నేరస్తులకు శిక్ష పడేలా చూడాలి

- గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు కృషి చేయాలి
- నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల

మాట్లాడుతున్న ఎస్పీ జానకి షర్మిల

నిర్మల్ అర్బన్, జనవరి 18 : దర్యాప్తుల్లో ఉన్న కేసులపై సమగ్ర విచారణ జరిపి నేరస్తులకు శిక్ష పడేలా చూడాలని జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాల యంలో నిర్వహించిన నేర సమీక్షలో ఆమె మాట్లాడారు. పోలీస్‌స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను పోలీసు అదికారులను అడిగి తెలుసుకుకున్నారు. వాటిని సత్వరమే పరిష్కరించాలని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నమోదయ్యే ప్రతి కేసును పారదర్శకంగా విచారణ చేపట్టి పకడ్బందీగా ఇంటరాగేషన్ రిపోర్టు తయారు చేసి కోర్టులో చార్జిషీట్ వేయడం ద్వారా నిందితులకు త్వరగా శిక్ష పడే అవకాశాలు ఉన్నాయన్నారు. బాధితులతో మర్యాదగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ, తదితర కేసుల్లో త్వరిత గతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్లను దాఖలు చేయాలన్నారు. నేరాలు జరిగే ప్రదేశాలు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రదేశాలను హాట్‌స్పాట్‌గా గుర్తించి పాయింట్ బుక్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం నిఘాను పటిష్టం చేయాలని పేర్కొన్నారు. సిబ్బంది బాధ్యతయుతంగా పని చేస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని తెలిపారు.కార్యక్రమంలో అదనపు ఎస్పీ వీరన్న, భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్, డీఎస్పీ గంగారెడ్డి, ఎస్పీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఏసీపీలు రామకృష్ణ, సతీశ్, అరుణ, సీఐలు శ్రీనివాస్, మోహన్, నవీన్ కుమార్, నైలు, వినోద్, రాజారెడ్డి, మల్లేశ్ తదితరులున్నారు.

హాజరైన పోలీసులు, న్యాయవాదులు

గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తులు

నిర్మల్ టౌన్, జనవరి 18 : మైనార్టీ గురుకుల పాఠశాలల్లో 2024-25 సంవత్సరానికి గానూ 5వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని నిర్మల్ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పల్లవి, బాలుర కళాశాల ప్రిన్సిపాల్ మహేశ్ వేర్వేరు ప్రకటనలో తెలిపారు. నిర్మల్ జిల్లాలో ఒక్కొక్క పాఠశాలలో 40 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఇందులో ముస్లిం, మైనార్టీలకు 26, క్రిస్టియన్లకు 2, మిగతావి ఇతరులకు రిజర్వేషన్ ప్రకారం సీట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ఫొటో, ఆధార్‌కార్డుతో ఈ నెల 18 నుంచి వచ్చే నెల 6 వరకు ప్రభుత్వ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి లక్కీడీప్ ద్వారా ఎంపిక చేసి ప్రవేశాలు కల్పిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు 733117098 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

భైంసా : కరపత్రాలను విడుదల చేస్తున్న మైనార్టీ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు

భైంసాలో..

భైంసా, జనవరి 18 : భైంసా మైనార్టీ గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జబ్బార్ పేర్కొన్నారు. గురువారం దానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. నేటి నుంచి దరఖాస్తులు ప్రారంభమ య్యాయని 5వ తరగతి ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో అడ్మిషన్లు చేసుకుంటామని తెలిపారు. మైనార్టీ విద్యా ర్థులకు 75 శాతం సీట్లు నాన్ మైనార్టీ కేటగిరిలోని బీసీ, ఎస్టీ, ఎస్టీ, ఓసీ విద్యార్థులకు 25 శాతం సీట్లు రిజర్వు చేస్తారని పేర్కొన్నారు. మైనార్టీ విద్యార్థులకు, ముందుగా దరఖాస్తు చేసుకున్న వారికి, నాన్ మైనార్టీ విద్యార్థులకు లక్కీ డ్రా ద్వారా ప్రవేశాలను కల్పిస్తామన్నారు. ఫిబ్రవరి 6వ తేదీ వరకు పాఠశాల, వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకో వచ్చన్నారు. వివరాలకు 7331 170 839, 9704479683, 9885125575, 9866828425లో సంప్రదించాలన్నారు.

ఖానాపూర్‌లో..

ఖానాపూర్ టౌన్, జనవరి 18 : ఖానాపూర్‌లోని మైనార్టీ గురుకుల పాఠశాలలో 5 నుంచి 8 వ తరగతిలో ప్రవేశానికి ఫిబ్రవరి 6 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని కళాశాల ప్రిన్సిపాల్ మంతెన సత్యం తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరానికి బైపీసీ, ఎంపీసీలో సీట్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 9494027314, 7893 899886 నంబర్లలో సంప్రదించాలన్నారు.

మైక్‌సెట్ విరాళం

భైంసాటౌన్, జనవరి 18 : వానల్‌పాడ్ జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుడు ఎస్ గణపతి పాఠశాలకు రూ. 7 వేల విలువైన మైక్‌సెట్‌ను విరాళంగా గురువారం అందించారు. హెచ్ఎం పసుల గంగాధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలకు ఉపయోగపడే పనులనే చేపట్టాలి

సోన్, జనవరి 18 : ఉపాధి హామీ పథకంలో ప్రజలకు ఉపయోగపడే పనులను మాత్రమే గ్రామసభల్లో ఎంపిక చేసుకోవాలని జడ్పీ సీఈవో సుధీర్‌కుమార్ సూచించారు. గురువారం సోన్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ ఉపాధిహామీ పథకం కింద చేపట్టే పనుల వివరాలను గ్రామసభల్లో ఎంపిక చేయాలని కోరారు. తహసీల్దార్ శివరాజ్, ఎంపీడీవో మోహన్‌రెడ్డి, ఎంపీవో కలీం, తదితరులు పాల్గొన్నారు.

దయాకర్‌కు ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలి

భైంసా, జనవరి 18 : అర్హుడైన దయాకర్‌కు ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలని మాల మహానాడు నిర్మల్ జిల్లా అధ్యక్షుడు భీంరావు డొంగ్రే పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని విశ్రాంతి భవనం ఎదుట విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్‌ను త్యాగం చేశారని అన్నారు. కౌన్సిలర్ గౌతం పింగ్లే, అనిల్ దగ్దే, రాహుల్, అంబాదాస్, ప్రకాశ్, శ్రీకాంత్, బన్సోడే, దళిత్ ఉన్నారు.

పత్తి క్వింటాల్‌కు రూ.6970

ఎదులాపురం, జనవరి 18 : పత్తి యొక్క ప్రధాన పొడువు నాణ్యత రావడం లేనందున వస్త్ర పరిశ్రమ భారత ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాల ప్రకారం పత్తి కొనుగోలు చేస్తామని ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ కార్యదర్శి మధుకర్ ఒక ప్రకటనలో తెలిపారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సంస్థ ద్వారా ఈ నెల 22 తేదీ నుంచి నాణ్యత ప్రమాణల కింద పత్తి క్వింటాల్‌కు రూ.6970కు కొనుగోలు చేస్తారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని రైతులు గమనించి మార్కెట్ కమిటీకి సహకరించాలన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

నిర్మల్ టౌన్, జనవరి 18 : మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 28వ వర్ధంతిని గురువారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పేద ప్రజల హక్కుల కోసం ఆయన అమలు చేసిన పథకాలు ఇప్పటికీ ప్రజలు మరచిపోరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మోహిన్, నాయకులు సిరికొండ రమేశ్, రమేశ్, షేక్ మౌలానా, గపూర్, నరహరి, పోచమ్మ, చందు, రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహం వద్ద పూలమాల వేసి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

పెంబి, జనవరి 18 : రోడ్లపై చెత్తాచెదారం వేయకుండా గ్రామాన్ని శుభ్రంగా ఉంచాలని సర్పంటచ్ పూర్ణచందర్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంక్ సమీపంలో డ్రైనేజీ పనులను ప్రారంభించారు. కార్యదర్శి నవీన్ ఉన్నారు.

ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలి

నిర్మల్ అర్బన్, జనవరి 18 : ప్రతి ఒక్క రూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు పేర్కొన్నారు. గురువారం గండిరామన్న దత్తసాయి ఆలయంలో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నిత్యాన్నదాన పూజకు రూ.51,116 విరాళంగా అందించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు లక్కాడి జగన్ మోహన్ రెడ్డి, బూరాజ్, ఆకుల హరీశ్, గణేశ్, శేఖర్, రాంరెడ్డి, రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపు గుండె వైద్య శిబిరం

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 18 : ఈ నెల 20న నిర్మల్‌లోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఆర్‌బీఎస్కే, డైస్ ఆధ్వర్యంలో చిన్నారులకు ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి ధన్ రాజ్, శ్రీనివాస్ తెలిపారు. 0 నుంచి 18 ఏళ్లలోపు వారికి గుండెకు సంబంధించిన వ్యాధులకు పరీక్షలు చేయనున్నట్లు వారు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన కిమ్స్ వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహిస్తారన్నారు.

గంగాపూర్ వంతెన నిర్మాణానికి కృషి చేస్తా

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

కడెం, జనవరి 18 : కడెం నదిపై గంగాపూర్ గ్రామానికి వెళ్లే వంతెన నిర్మాణానికి కృషి చేస్తానని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని గంగాపూర్ గ్రామాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గిరిజనులు ఎమ్మెల్యే బొజ్జుకు డప్పుచప్పుళ్లతో స్వాగతం పలికారు. అంతకు ముందు స్థానిక నాయకులతో కలిసి గంగాపూర్ వంతెనను ఆయన పరిశీలించారు. రెండేళ్లుగా భారీ వర్షాల వల్ల వంతెన కొట్టుకుపోవడంతో నిర్మాణ పనులు నిలిచిపోయాయని, త్వరలోనే తిరిగి నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ విషయమై జిల్లా ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ఎంపీపీ అంథోని అలెగ్జాండర్, పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల మల్లేశ్ యాదవ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పొద్దుటూరి సతీశ్‌రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ కడార్ల గంగనర్సయ్య, ఎంపీటీసీ దాసు, సర్పంచ్‌లు ఆరంపల్లి శాంత, సదర్‌లాల్, భీంబాయి, నాయకులు బరుపటి రమేశ్, జహీర్, గంగాధర్, వెంకటేశ్, శంకర్, భూషణ్, సాగర్, రాజన్న ఉన్నారు.

కడెం నది వద్ద వంతెన నిర్మాణం చేపట్టే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ముధోల్, జనవరి 18 : మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో గురువారం 369 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే రామారావు పటేల్ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డలకు ఈ పథకం చాలా ప్రయోజనంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కోమల్ రెడ్డి, తహసీల్దార్ అతిఖోద్దీన్, మాజీ జడ్పీటీసీ లక్ష్మీనర్సాగౌడ్, ఎంపీటీసీ భూమేశ్ పాల్గొన్నారు.

చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్ →

చెరువు కాలువ పరిశీలన

కాలువను పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్

నర్సాపూర్(జీ), జనవరి 18 : మండల కేంద్రంలో గొలుసు కట్టు కాలువలు ఆక్రమణకు గురైందని స్థానిక రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాలువ పరిసరాలను గురువారం తహసీల్దార్ శ్రీనివాస్ పరిశీలించారు. వెంచర్ చివరి భాగంలో నుంచి కాలువ తవ్వటానికి భూ యజమాని ఒప్పుకున్నట్టు ఆయన తెలిపారు. దీనికి రైతులు ఒప్పుకోలేదు. పూర్వపు స్థితిలోనే కాలువ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తదుపరి చర్యలు త్వరలో తీసుకుంటామని తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. ఇందులో ఆర్ఐ వేణుగోపాల్, సర్వేయర్ మోహన్ కృష్ణ, ఆయిటి మహేశ్, రైతులు పాల్గొన్నారు.

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

లోకేశ్వరం, జనవరి 18 : లోకేశ్వరం మండలం పాట్‌పెల్లి (బీ) గ్రామానికి చెందిన బోరిగామ గణేశ్ (23) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గణేశ్‌కు చిన్నప్పటి నుంచి మతిస్థిమితం సరిగా లేదు. గురువారం ఉదయం తన పొలంలో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గణేశ్ తండ్రి నర్సయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

నేడు విద్యుత్ పరిష్కార వేదిక

కుంటాల, జనవరి 18 : కల్లూర్ సెక్షన్ ఆఫీస్ పరిధిలోని విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక శుక్రవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు 33/11 కేవీ కల్లూర్ సబ్‌స్టేషన్‌లో జరుగుతుందని విద్యుత్ ఏఈ శివ ప్రసాద్ తెలిపారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

సత్సంబంధాలు మెరుగుపర్చుకోవాలి

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్పీ, పోలీసులు

నిర్మల్ అర్బన్, జనవరి 18 : ప్రజలతో సత్సంబంధాలు మెరుగుపర్చుకుని శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల పేర్కొన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అసోసియేషన్ సభ్యులు ప్రచురించిన నూతన సంవత్సర పోలీస్ క్యాలెండ ర్‌ను ఆవిష్కరించారు. ప్రజలకు పోలీసులు అండగా నిలవాలని సూచించారు. అదనపు ఎస్పీ వీరన్న, భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్, డీఎస్పీ గంగారెడ్డి పోలీసు అసోసి యేషన్ అధ్యక్షుడు విరాసత్ అలీ తదితరులున్నారు.

టెట్ నిబంధనపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

నిర్మల్ అర్బన్, జనవరి 18 : టెట్ నిబంధనపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని, దీనిపై ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జుట్ట గజేందర్ తెలిపారు. ఇన్ సర్వీస్ టీచర్లకు ఆయా పదోన్నతులకు సంబంధించి టెట్ నుంచి పూర్తి మినహాయింపును ఇస్తూ ప్రభుత్వం వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ నింబంధనలలో 2010 తర్వాత ఉపాధ్యాయ నియామకాలకు ఇది కనీస విద్యార్హత మాత్రమేనని గుర్తు చేశారు. అంతకు ముందు నియామకమైన ఉపాధ్యాయులకు ఆయా నోటిఫికేషన్లలో కానీ నియామకపు పత్రాలలో కానీ టెట్ షరతులు ఎక్కడా విధించలేదని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319415-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

మామడ, జనవరి 18 : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ సర్పరాజ్ నవాజ్, ఎంపీడీవో రమేశ్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో 2కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎంపీవో గోవర్ధన్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవిచంద్రకుమార్, కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

దిలావర్‌పూర్‌లో..

దిలావర్‌పూర్, జనవరి 18 : మండలకేంద్రమైన దిలావర్‌పూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఓటరు నమోదు, ఓటు హక్కుపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ శంకర్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి పట్వారి నవీన్, అధ్యాపకులు సత్యపాల్‌రెడ్డి, శోభన్‌బాబు, జైపాల్, కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

మామడ : 2కే రన్‌లో పాల్గొన్న అధికారులు, ప్రజలు

అందుబాటులో యూరియా

సోన్, జనవరి 18 : నిర్మల్ మండలంలోని రైతులకు అవసరమయ్యే యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నిర్మల్ మండల వ్యవసాయ శాఖ అధికారి వసంత్ రావు తెలిపారు. ఇప్పటికే పీఏసీఎస్ కేంద్రాల ద్వారా అన్ని అగ్రోస్ కేంద్రాల్లో యూరియా నిల్వలను అందుబాటులో ఉంచామని, రైతులు పట్టాదారు పాసుపుస్తకంతో ఆధార్ లింక్ చేసుకొని యూరియాను పొందవచ్చన్నారు.

బస్సు కింద పడి యువకుడి మృతి

కుభీర్, జనవరి 18 : మండలంలోని బాకోట గ్రామం వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమా దంలో నీలేవార్ శివాజీ (32) మృతి చెందినట్లు ఎస్ఐ ఎండీ షరీఫ్ తెలిపారు. శివాజీ తానూర్ మండలం మసల్ల గ్రామానికి చెందిన వాడు. కాగా భార్యతో కలిసి అత్తగారింటికి వచ్చి తిరిగి వెళ్లే క్రమంలో బీటీ రోడ్డు దాటుతుండగా అతి వేగంగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఆయనను ఢీకొట్టింది. దీంతో శివాజీ అక్కడిక్కడే మృతి చెదాడు. బస్సు డ్రైవర్ సిద్ధిఖ్ నిర్లక్ష్యం వల్ల ప్రమాదం జరిగినట్లు భార్య రంజన ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

జేపీఎస్‌ల కార్యవర్గం

కుభీర్, జనవరి 18 : తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ మండల కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పవార్ విజయ్ కుమార్, ఉపాధ్యక్షులుగా ఈ లక్ష్మణ్, హరీశ్, ప్రధాన కార్యదర్శిగా పాముల కిరణ్‌కుమార్, సహ కార్యదర్శిగా రాజన్న, కోశాధికారులుగా కే వినోద్, రాథోడ్ సురేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో జిల్లా ఉపాధ్యక్షుడు తోట సంజీవ్, మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తుంపర సేద్యం.. రైతులకు లాభం

- సాగునీరు, శ్రమ ఆదా అధిక దిగుబడులు సాధ్యం
- డ్రిప్, స్ప్రింక్లర్ల వాడకంపై రైతుల ఆసక్తి

ముధోల్, జనవరి 18 : వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులపై రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. సులభ పద్ధతిలో వ్యవసాయం చేయడం తక్కువ ఖర్చు, శ్రమతో ఎక్కువ దిగుబడి సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగు చేసేందుకు సూక్ష్మ తుంపర సేద్యం ఎంతో దోహదపడుతున్నది. సాగునీటి ఎద్దడి ఉండే మెట్ట ప్రాంతాల్లో తుంపర సేద్యం వైపు రైతులు మొగ్గు చూపుతున్నారు. రైతులు అధిక లాభాలను గడిస్తున్నారు. ప్రభుత్వం వీటికి అనుగుణంగా సబ్సిడీపై సంబంధిత పరికరాలను అందజేస్తున్నది. వేరుశనగ, శనగ, మక్క జొన్న, కంది పంట, ఆకుకూర తోట సాగు తుంపర సేద్యం ద్వారా చేయవచ్చని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు.

తక్కువ ఖర్చుతోనే స్ప్రింక్లర్ల ఏర్పాటు

తుంపర సేద్యంలో భాగంగా స్ప్రింక్లర్లను ఏర్పాటు చేసుకునేందుకు రైతులకు ఖర్చు తక్కువే.. ఎకరం భూమిలో పంట సాగు కోసం స్ప్రింక్లర్లు కొనుగోలు చేసేందుకు రూ. 5 నుంచి 6 వేల వరకు ఖర్చు అవుతుంది. రైతులు స్ప్రింక్లర్ పైపులు ఎప్పుటికప్పుడు శుభ్రం చేసుకుంటే ఎక్కువ రోజులు పని చేస్తాయి.

లాభాలు

పొలం గట్లు, కాలువలు, మడులు చేయాల్సిన అవసరం ఉండదు. దీంతో రైతుకున్న భూమి విస్తీర్ణం మొత్తం సాగు చేయవచ్చు.

– సాంప్రదాయక నీటి పారకం విధానంతో పొలం గట్లు, కాల్వ గట్లకు నీరు వృథాగా పోతుంది. స్ప్రింక్లర్ల వాడకంతో నీటి వృథా ఉండదు. నీటిని తరుచూ అందించడం వల్ల పంట ఏపుగా పెరిగి దిగుబడులు కూడా సాధించవచ్చు.

– స్ప్రింక్లర్ల ద్వారా మొక్కకు కావాల్సిన నీరు అందుతుంది. మొక్కలకు అవసరమైన నీటిని ఎక్కువ సార్లు తక్కువ మోతాదులో ఇవ్వవచ్చు. స్ప్రింక్లర్ల నుంచి వెలువడే నీటి తుంపర్ల వల్ల నీరు నిల్వ ఉండదు. అవసరమైన నిష్పత్తిలో నీరు గాలి ఉంటూ విత్తనాలు సక్రమంగా మొలకెత్తుతాయి.

దిగుబడి బాగుంటుంది..

బిందు, తుంపర సాగు విధానంతో పంటలకు సమయానికి సరిపడా నీరు అందుతుంది. దీంతో పంట ఏపుగా పెరుగుతుంది. పంట దిగుబడులు సాధారణం కంటే ఎక్కువ వచ్చే అవకాశం ఉంది. పాత పద్ధతిలో పంటలు నీరందించాలంటే ఎక్కువ నీరు వృథా అవుతుంది. ఆరుతడి పంటలు వేసే రైతులు ఈ మార్గం ఎంచుకోవడం ఎంతో మంచిది.

స్ప్రింక్లర్ల సాయంతో సాగు చేస్తున్న శనగ పంట

-వ్యవసాయాధికారి (భాస్కర్)

నీరు సరిపడా అందుతుంది..

రైతులు తక్కువ శ్రమ, తక్కువ సాగు నీటి వినియోగం లాంటి సులభ పద్ధతుల్లో పంటలు సాగు చేసి దిగుబడులు పెంచుకోవాలి. డ్రిప్పు, స్ప్రింక్లర్ల ద్వారా పంటకు సరిపడా నీటిని అందించడంతో పాటు పనిభారం, సమయం కలిసి వస్తుంది. పంటకు స్ప్రింక్లర్లు అమర్చి కొంత సమయాన్ని ఇతర పనులకు వాడుకోవచ్చు. ఆరుతడి పంటల సాగుతో అధిక దిగుబడులు పొందవచ్చు.

- మోహన్, రైతు (ముధోల్)